GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

గురువారం 24 -7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



- ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు వంకలు
- పలు జిల్లాలకు ఎల్లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన అధికారులు
- నిండుకుండలా మారిన మేడిగడ్డ బ్యారేజ్
- పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ అధికారుల హెచ్చరికలు

# తెలంగాణలో.. కుండపోత వర్షాలు

గత నాలుగు రోజులుగా రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. పశ్చిమ ద్రోణి ప్రభావంతో తెలంగాణలో ఇవాళ, రేపు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ముఖ్యంగా ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇవాళ ఆదిలాబాద్, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ జిల్లాలకు అరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సిద్దిపేట, హనుమకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, ఖమ్మం, వికారాబాద్, మహబూబ్నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్ తో పాటు మిగతా జిల్లాల్లో ఆకాశం మేఘావృతమై ఉండడంతో పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు.. అప్పుడప్పుడు జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

క్రైమ్ మిర్రర్,
మహాదేవ్ పూర్ ప్రతినిధి

2లో

# అర్హులకు చిన్నచిన్న కారణాలతో ఇందిరమ్మ ఇళ్లు రాలేదు

- దళారుల చేతుల్లోకి సంక్షేమ పథకాలు వెళ్లొద్దు
- ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి
- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం
- మునుగోడులో 1828 నూతన రేషన్ కార్డులు పంపిణీ
- లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ
- లబ్ధిదారులకు చిన్నచిన్న కారణాలతో ఇందిరమ్మ ఇళ్లు రాలేదు

4లో

# నగరంలో భారీగా పట్టుబడ్డ డ్రగ్స్.. 9 మంది అరెస్ట్



హైదరాబాద్ : నగరంలో డ్రగ్స్ మాఫియా పై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఇందులో భాగంగానే తాజాగా నగరంలో భారీ ఎత్తున డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ విక్రయిస్తున్న 9 మందిని హెచ్‌న్యూ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. డ్రగ్స్ విక్రయిస్తూ పట్టుబడిని తొమ్మిది మందిలో ఆరుగురు కొకైన్ సరఫరా చేస్తున్నవారు కాగా.. మరో ముగ్గురు మెఫిడ్రీన్ సరఫరా చేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో పోలీసులు గుర్తించారు. నిందితుల నుంచి 286 గ్రాముల కొకైన్, 11 గ్రాముల ఎక్స్‌టసీ, ఒక గన్, 12 మొబైల్స్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# భూమి, కూలీ పోరాటాలను ఉధృతం చేస్తాం

✦ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య




**బీబీనగర్, జూలై 23(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మిగులు భూములను భూమిలేని పేదలకు పంచాలని, కనీస వేతనాలు చట్టం అమలు చేసి రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూమి, కూలీ పోరాటాలను ఉధృతంగా నిర్వహిస్తామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య తెలిపారు. బుధవారం బీబీనగర్ మండల కేంద్రంలోని పి.ఆర్.జి ఫంక్షన్ హాల్ లో జరుగుచున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా ప్రారంభ సూచికగా సంఘం జెండాను నాగయ్య గారు ఆవిష్కరించిన అనంతరం కేరళ మాజీ ముఖ్యమంత్రి, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం వ్యవస్థాపకులో ఒకరైన కామ్రేడ్ వి.ఎస్ అచ్యుతానందన్ మృతికి కమిటీ సంతాపాన్ని తెలియజేసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులను ఉద్దేశించి నాగయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వివిధ రకాల సంబంధించిన ప్రభుత్వ భూములు లక్షలాదికరాలు ఉన్నాయని వాటిని భూమిలేని పేదలకు పంచడానికి నీటి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమి ఇబ్బంది అవుతుందో తెలియజేయాలని ప్రశ్నించారు. గత పాలకులు పది సంవత్సరాలు మాటలతో కాలమెల్లదీశారని విమర్శించారు. నేటి ప్రభుత్వము అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు వాటిని అమలు చేయడం లేదని అన్నారు. రాష్ట్రంలో లక్ష మందికి పైగా గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని వారందరికీ 120 గజాల స్థలమిచ్చి ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. గత 60, 70 సంవత్సరాలుగా ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్నా పేదలందరికీ పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని నాగయ్య కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక మంది వ్యవసాయ కార్మికులు పేదలు తమ నివాస ప్రాంతాల్లో సరైన పనులు దొరకక కనీస వేతనం అమలు జరగక నేటికీ వలసలు పోతున్న పరిస్థితి ఉందని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు చట్టాన్ని అమలు చేసి రోజు కూలీ 800 వందల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసినారు. వ్యవసాయ కూలీలు నివసిస్తున్న ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని వ్యవసాయ కూలీలు నివసిస్తున్న ప్రాంతాల్లో ప్రత్యేక నిధులు కేటాయించి రోడ్లు, విద్యుత్తు, డ్రైనేజీ, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఇస్తానన్న 12 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకా విద్యా, వైద్యం అందుబాటులో లేక పేదలు తమ కూలి డబ్బులన్నింటిని వాటికే ఖర్చు చేస్తున్నారని ప్రభుత్వ రంగంలో కూడా విద్య, వైద్యము అందించాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పై పోరాటాలు కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో జాతీయ కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, బొప్పని పద్మ, నారీ ఐలయ్య, పొన్నం వెంకటేశ్వర్ రావ్ , మచ్చ వెంకటేశ్వర్లు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల్ల పెంటయ్య, గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌలు, ప్రజా సంఘాల నాయకులు ఎరుకలి బిక్షపతి, యస్.డి ఉమర్, మేకల బాబు, బండారి శ్రీరాములు, కొండాపురం యాదగిరి, దొడ్డి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో.. 'కుండపోత వర్షాలు'



మహాదేవ్ పూర్ మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ బ్యారేజ్ కి వరద ప్రవాహం పెరుగుతోంది. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా మహారాష్ట్రలోని ప్రాణహిత నది, తెలంగాణలోని గోదావరి నదుల ప్రవాహం గత వారం రోజులుగా క్రమంగా పెరుగుతూ వస్తోంది. దీంతో బ్యారేజ్ లోని మొత్తం ఎనిమిది బ్లాక్ లలో ఉన్న 85 గేట్లను ఎత్తి అంతే మొత్తంలో వరద ప్రవాహాన్ని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. బరాజ్ లో ప్రస్తుత వరద ప్రవాహం సముద్ర మట్టానికి 90 మీటర్ల ఎత్తులో ఉందని వర్షాల కారణంగా బ్యారేజ్ కు వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నదని అధికారులు తెలిపారు. గోదావరి పరివాహక గ్రామాలైన అంబటిపల్లి, పెద్దంపేట, లెంకలగడ్డ తో పలు గ్రామాల ప్రజలకు అధికారులు పలు సూచనలు చేశారు. మేడిగడ్డ బ్యారేజ్ లో గేట్లు అన్ని ఎత్తివేయడం జరిగిందని, గోదావరి లో మత్స్యకారులు ఎవరూ చేపల వేటకు వెళ్లొద్దని, ఇతరులు ఎవరు గోదావరి స్నానాలకు వద్దకు వెళ్లకూడని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.



## రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ మరింత సమర్థవంతంగా నిర్వహించాలి

✦ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి బ్యూరో:** జిల్లాలోని పలు రెసిడెన్షియల్ పాఠశాలలను బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సందర్శించారు. రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు కల్పన పరిశీలనకు ప్రతి రెసిడెన్షియల్ పాఠశాల మరియు హాస్టల్ లో వసతులు పర్యవేక్షణకు ఒక ప్రత్యేక అధికారిని నియమించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ప్రత్యేక అధికారులు వారికి కేటాయించబడిన రెసిడెన్షియల్ పాఠశాలలను పరిశీలించి, వసతులు సౌకర్యాలు కల్పనపై సమగ్ర సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. నివేదిక ఆధారంగా త్వరలో ప్రిన్సిపాల్స్ మరియు ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అందువల్ల ప్రత్యేక అధికారులు తప్పని సరి వారికి కేటాయించిన రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి, వారి ఫీడ్‌బ్యాక్‌ను అందచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## నిర్మాణంలో ఉన్న రాళ్లవాగు వంతెన..కొట్టుకుపోయిన తాత్కాలిక దారి

**క్రైమ్ మిర్రర్, ములుగు:** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని యాకన్నగూడెం గ్రామ సమీపంలో రాళ్ళవాగు వంతెన నిర్మాణంలో ఉన్నందున తాత్కాలికంగా వేసిన దారి రాళ్లవాగు ఉధృత వలన కొట్టుకొని పోయింది. కావున చర్ల మరియు వెంకటాపురం మధ్య రాకపోకలు నిలిపివేయడం జరిగింది. వాహనదారులు గమనించి భద్రాచలం వైపు వెళ్లేవారు ఏటూరునాగారం- మణుగూరు మీదుగా వెళ్లవలసిందిగా వెంకటాపురం ఎస్సై తిరుపతి రావు పరిసర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన గోవర్ధన్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి:** పటాన్ చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండలంలోని మంబాపూర్ గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కంజర్ల సుదర్శన్, అనారోగ్యంతో మృతిచెందిన నీరుడి శ్రీనివాస్ కుటుంబాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సి.జి.ఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, అవసరమైన సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు ప్రకాష్, దయానంద్, లక్ష్మణ్, రాజు, వీరయ్య, వీరేష్, రమేష్ పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర బీసీ కమీషన్ ఛైర్మన్ నిరంజన్ కి వినతి పత్రం అందజేసిన ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కిలి రాజు యాదవ్

**హైదరాబాద్, జూలై 23(క్రైమ్ మిర్రర్):** విద్యా సంవత్సరం ప్రారంభమై 2నెలలు కావస్తున్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గురుకుల విద్యా సంస్థలలో అనేక సమస్యలు, విద్యార్థుల ఆత్మహత్యలు, ఫుడుపాయిజన్ తదితర సమస్యల గురించి. మేము బిజెపి ఓబీసీ మోర్చా తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని బీసీ గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యల మీద మీ దృష్టికి తీసుకువచ్చే విషయాలు ఏమనగా, ఈ సంవత్సరం కూడా అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అనేక గురుకులాలలో ఫుడ్పాయిజన్ వలన విద్యార్థులు చనిపోవడం జరుగుతున్నది. అత్యధిక శాతం గురుకులాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు మానసిక ఇబ్బందులతో చదువు మానేయడం లేదా ఆత్మహత్యలకు పూనుకుంటున్నారు. కావున తక్షణమే బీసీ కమీషన్ గురుకులలో సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం తగు చర్యలు తీసుకొనే విధంగా మీరు జోక్యం చేసుకోవాలని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని స్పందించాలని కోరుతున్నాము.దద్వారా అలాగే ప్రతి గురుకులానికి ఒక పేరేంట్స్ కమిటీ అందులో ప్రభుత్వ పరంగ ఒక అధికారిక కమిటిని వేసి ప్రతినెల రెండుసార్లు సమావేశం నిర్వహించి అక్కడి సౌకర్యాలు ఇబ్బందులపై నివేదిక ద్వారా సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని మనవి. అలాగే చనిపోయిన విద్యార్థులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని, చికిత్స పొందుతున్న విద్యార్థులకు తగిన ఆర్థిక సహాయం చేయాలని మీ ద్వారా కోరుతున్నాము.

- బీసీ గురుకులాలలో విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా తక్షణమే పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా ఏర్పాట్లు చేయాలి
- వందలాది మంది విద్యార్థులకు ఒకటి రెండు మూడు బాత్రూములు ఉన్నట్లు గతంలో మా దృష్టికి వచ్చాయి. కావున సరిపడా టాయిలెట్స్ ఏర్పాటు చేయాలి
- గురుకులాలు 90% అద్దె భవనాల్లో సరైన సౌకర్యాలు లేని భవనాలు తీసుకోవడం వలన విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో అద్దె చెల్లించని ప్రభుత్వాలు భవన యజమానులు తాళాలు వేసుకున్నారు కావున తక్షణమే అద్దెలు చెల్లించి విద్యార్థులకు అసౌకర్యం లేకుండా చేయాలి
- ఇంటర్మీడియట్ విద్యా సంవత్సరం ఇప్పటికే జూన్ 2 తారీఖున ప్రారంభం అయిన సందర్భంగా వారికి పాఠ్యపుస్తకాలు అందలేదని మా దృష్టికి వచ్చింది తక్షణమే వారందరికీ పాఠ్యపుస్తకాలు అందించాలి
- విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టేందుకు చర్యలు తీసుకుంటూనే మంచినీరు సదుపాయం కల్పించేందుకు వాటర్ ప్యూరిఫైయర్లు తగిన రీతిలో ఏర్పాటు చేయాలిఉన్న ఖాళీలను టీచింగ్ నాన్ టీచింగ్ వెంటనే భర్తీ చేయాలి గురుకులాలలో పనిచేస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ బదిలీల కోసం పెట్టుకున్న దరఖాస్తులను పరిష్కరించి సొంత జిల్లాలకు పంపించేలా ఏర్పాటు చేయాలి, దాని వలన స్థానికంగా ఉండడం వలన ఎక్కువ ఇవ్వడానికి అవకాశం దొరుకుతుంది.
- గురుకులాలలో ఇంటర్మీడియట్ డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థులకు ఇండియన్ సివిల్ సర్వీసెస్, తెలంగాణ రాష్ట్ర పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేలా శిక్షణ ఇచ్చేలా ఏర్పాటు చేయాలి
- కొన్ని గురుకులాలలో విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా అనేక రిపేర్లు చేపించని కారణంగా శిథిలావస్థలో ఉన్నాయి కావున వెంటనే బాత్రూంలకు డోర్స్, హాస్టల్లో బెడ్స్ లాంటివి తక్షణం ఏర్పాటు చేయాలి

  శాశ్వత భవనాలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. కాని అలాంటి ప్రయత్నాలు ప్రభుత్వపరంగా మొదలు పెట్టినట్లు లేదు. కావున ఆ వైపుగా అడుగులు వేసేందుకు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలి
- ఇప్పటికే గురుకులాలలో పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ఈ విద్యా సంవత్సరంలో కూడా కొనసాగేలా చర్యలు తీసుకోవాలి.
- ప్రతి గురుకుల పాఠశాలలో కాంట్రాక్టు పద్ధతిలో సేవలందిస్తున్న సిబ్బందికి సమయానికి జీతాలు బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి.




- గురుకులాలలో ఉండే విద్యార్థులకు ముఖ్యంగా ఆరోగ్య రక్షణ విషయంలో అవసరమైన మందులు ఏర్పాటు హాస్పిటల్ సౌకర్యం డాక్టర్లు, నర్సులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి
- గత విద్యా సంవత్సరంలో కొన్ని గురుకుల పాఠశాలలో మత సంబంధిత బోధనలు జరిగినవన్నీ మా దృష్టికి వచ్చింది కావున భవిష్యత్తులో అలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి
- బీసీ గురుకుల లో ఐదో తరగతిలో మిగిలిన అడ్మిషన్లను ఎస్సీ ఎస్టీలకు ఇస్తూ బీసీల అవకాశాలకు గండి కొడుతున్నట్లు మా దృష్టికి వచ్చింది కావున బిసి గురుకులాలలో సీట్లను బీసీలకే ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి
- ఇంటర్మీడియట్ కాలేజీలలో ఆన్లైన్ అప్లికేషన్ పెట్టుకున్న వాళ్లకే అడ్మిషన్లు ఇస్తున్నారని తెలిసింది కావున ఆన్లైన్ పోర్టల్ ఇప్పటికే మూసివేశారు ఎవరైనా నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వారు ఆర్థిక సమస్యలు ఉన్నవారికి మానవతా దృక్పథంతో మిగిలిన అడ్మిషన్లను ఇవ్వాల్సిందిగా మనవి
- గురుకులాలలో ఏ జీవో అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్లను నియమించాలి
- బీసీ గురుకులాలలో ఖాళీగా ఉన్న ఆర్ సి ఓ పోస్టులను వెంటనే నింపి బాధ్యతలు అప్పగించాలి
- గురుకులాలలో ఖాళీగా ఉన్న స్వీపింగ్, శానిటేషన్ పోస్టులను నింపి పరిశుభ్రమైన వాతావరణం కోసం సిబ్బందిని
- నియమించాలి 6, 7, 8 తరగతులలో మిగిలిన బ్యాక్ లాగ్ ఉన్న ఖాళీలను నిరుపేద ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు వారి పిల్లలకు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి
- ˇత ఏడాది కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత బీసీ గురుకులాలలో విద్యార్థులకు కేవలం అకాడమిక్ పాఠాలు మాత్రమే కాకుండా ఇతర ట్రెకింగ్ సేలింగ్ లాంటి వాటిల్లో శిక్షణ ఇచ్చి ఎవరెస్టు ఎక్కడం కోసం పిల్లల్ని పంపించడం గొప్ప విషయం ఇలాగే వచ్చే ఏడాది కూడా మరింతమందికి శిక్షణ కల్పించాలని కోరుతున్నాం
- గురుకులాలలో అవినీతి అక్రమాలకు తావు లేకుండా అవినీతికి పాల్పడిన అధికారులను తక్షణమే సస్పెండ్ చేస్తూ వారికి తగిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలి తద్వారా అకాడమిక్ వ్యవస్థ బలోపేతం అవుతుంది వచ్చే విద్యా సంవత్సరంలో కూడా క్రమశిక్షణ అవినీతి అక్రమాల విషయంలో నిక్కచ్చిగా వ్యవహరించాలని కోరుతున్నాం
- గురుకులాలలో చదువుతున్న విద్యార్థులు దేశస్థాయిలో జరిగే పోటీ పరీక్షలు అయినా ఐఐటి, నీట్ అడ్మిషన్లు పొందేందుకు తగిన రీతిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కోరుకుంటున్నాము
- పైన తెలిపిన విషయంపైన బీసీ కమీషన్ మీరు తగిన చర్యలు తీసుకునేలా మరియు ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచేలా సహకరించాలని మనవి.



## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి జర్నలిస్టుల వినతి

- **జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి**
- **నియోజకవర్గ అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్**

**మునుగోడు (క్రైమ్ మిర్రర్) :** మునుగోడు నియోజకవర్గంలోని జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు)ఆధ్వర్యంలో బుధవారం మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.. నియోజకవర్గ అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్ మాట్లాడుతూ.. అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు కేటాయించా లన్నారు. ప్రత్యేక కోటా కింద ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. ఆరోగ్య బీమా కింద ప్రత్యేకంగా హెల్త్ కార్డులు కేటాయించాలన్నారు. మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు జీవిత బీమా కింద రూ.10 లక్షలు ఇవ్వాలని,ఇంటి స్థలాలు ఇవ్వలేని పక్షంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించాలనీ కోరారు..డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,జర్నలిస్టు యూనియన్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శ్యామ్ ,నియోజకవర్గ ఉపాధ్యక్షులు జాజుల స్వామి,సహాయ కార్యదర్శి కృష్ణ,ఇంద్రసేనారెడ్డి జర్నలిస్టులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అదికారిని కలసిన దివ్యంగులు...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** ఆరోగ్య కేంద్ర గల మెట్లు చాల ఎత్తు ఉండడంతో దివ్యాంగులకు వయోవృద్ధులకు చిన్న పిల్లలకి మెట్లు ఎక్కడానికి వీలు లేనందున గొల్లపల్లి మండల దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ న్ని ర్యాంపు అలాగే ఇనుప కడ్డీలను ఏర్పాటు చేయాలని కోరగా డాక్టర్ సానుకూలంగా స్పందించి 30 రోజుల నుంచి 46 రోజుల్లో ఈ సమస్యను పరిష్కారం చేస్తా అని హామీ ఇవ్వడం జరిగింది . ఇట్టి కార్యక్రమానికి గొల్లపల్లి మండల దివ్యాంగుల అధ్యక్షులు అశోక్. ఉపాధ్యక్షుడు నేరెళ్ల ఆశయ. ప్రధాన కార్యదర్శిలు అనంతుల శేఖర్ రెడపాక రాజేందర్ కోశాధికారి షేర్మియా జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు. ముఖ్య సలహాదారు తాండ్ర రాజయ్య. కార్యవర్గ సభ్యులు ముగల రవి కంటే భూపతి. పాల్గొనరు.



# గ్రామాలకు వెంటనే బీటీ రోడ్డు వేయాలి

- అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీలో రేషన్ షాపును ఏర్పాటు చేయాలి
- చౌటుప్పల్ ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా...వినతి పత్రం అందజేత
- నారాయణపురం బిజెపి మండల శాఖ అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్



**చౌటుప్పల్,జులై 23(క్రైమ్ మిర్రర్) :** సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీ పరిధిలోని హాబిటేషన్ గ్రామాలైన గొల్లగూడెం,నాగంవారి గూడెం గ్రామాలకు రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంస్థాన్ నారాయణపురం బిజెపి మండల శాఖ అధ్యక్షుడు సుర్విరాజ్ గౌడ్ అన్నారు. గ్రామాలకు రోడ్ల సౌకర్యాలతో పాటు, అల్లం దేవి చెర్వు గ్రామానికి రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని కోరుతూ సుర్విరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం చౌటుప్పల్ ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డి.ఈ కి అందజేశారు . ఈ సందర్భంగా సంస్థాన్ నారాయణపురం బిజెపి మండల శాఖ అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ మాట్లాడుతూ.. గత ఐదు, ఆరు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వాలకు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదన్నారు. వర్షాకాలం వచ్చిందంటే ఆ గ్రామాలకు వెళ్లే రోడ్లు పూర్తిగా బురదమయమై వరదలు వచ్చినప్పుడు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందన్నారు. ఆ సమస్యను తీర్చడం కోసం జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెంటనే స్పందించి గొల్లగూడెం, నాగం వారి గూడెం గ్రామాలకు బీటీ రోడ్లను వేయాలన్నారు.అదేవిధంగా అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీ పరిధిలో రేషన్ షాపు లేక ఆ గ్రామ పంచాయతీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉచిత రేషన్ సరుకులు తెచ్చుకోవడానికి కిరాయి డబ్బులు పెట్టుకొని పక్క గ్రామపంచాయతీలు అయిన సర్వేల్, కోతులాపురం గ్రామాలకు వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకునే క్రమంలో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అందులోనూ వృద్ధులు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దానికోసం యుద్ధ ప్రాతిపదికన అల్లందేవిచెర్వు గ్రామంలో రేషన్ షాపును ఏర్పాటు చేయాలని కోరుతూ డి.ఈకి వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, గొల్లగూడెం భూత్ అధ్యక్షులు గోధుమగడ్డ జంగారెడ్డి, ముక్కర్ల లింగస్వామి యాదవ్, సుర్వి వెంకటేష్ గౌడ్,గోధుమ గడ్డ మహేందర్ రెడ్డి,సుర్వి నరేష్ గౌడ్,సుర్వి శేఖర్ గౌడ్,ఎలిమినేటి రాజేందర్ రెడ్డి, సామ రఘుమారెడ్డి, వంటల రవి యాదవ్, గుండు లింగస్వామి గౌడ్, సుర్వి మహేష్ గౌడ్, వంటల లింగస్వామి యాదవ్,గోధుమగడ్డ నరేందర్ రెడ్డి, నోముల జనార్దన్ రెడ్డి,అన్నాలపు లింగస్వామి,ఎలిమినేటి శ్రీనివాసరెడ్డి,సుర్వి శేఖర్ గౌడ్, వంటల మహేష్ యాదవ్, అల్లం దేవి చెరువు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులకు చిన్నచిన్న కారణాలతో ఇందిరమ్మ ఇళ్లు రాలేదు





**మునుగోడు (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** నిజమయిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు రేషన్ కార్డులు ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు..మునుగోడు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మునుగోడు మండలానికి చెందిన 1828 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అందజేశారు..శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ...పేదలకు అండగా ఉండడానికి ప్రతిక్షణం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు..ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలుచేయడానికి నిబద్ధతతో పనిచేస్తుందని,నిబంధనల కారణంగా,చిన్న చిన్న కారణాలతో నిజమయిన అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు రాలేదు,వాటిని సడలించి నిజమయిన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించే బాధ్యత మనందరిపై ఉందన్నారు.సంక్షేమ పథకాలు నిజమయిన లబ్ధిదారులకు వెళ్ళాలని దళారుల చేతుల్లోకి వెళ్లొద్దు అని సూచించారు.నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇళ్లు రేషన్ కార్డులు వచ్చాయని,నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే ఇందిరమ్మ ఇళ్లు రేషన్ కార్డులు వస్తున్నాయని గుర్తుకు తెచ్చారు.పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు రాలేదని,కేవలం ఉప ఎన్నికలు వచ్చినప్పుడే సంక్షేమ పథకాలు అందించారన్నారు..ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ..రేషన్ కార్డు అనేది పేదవాళ్లకు చాలా ముఖ్యమైనది.సంక్షేమ పథకాలు నిష్పక్షపాతంగా లబ్ధిదారులకు అందేలా చూడాలని అభిప్రాయంతో శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి ఉన్నారని కులాల కచ్చితంగా పార్టీలకతీతంగా లబ్ధిదారులకు అందేలా చూడాలని అధికారులకు సూచించారు..ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యే చేస్తున్న ప్రయత్నం సంతోషకరమన్నారు. డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ దటి నారాయణ,వివిధ శాఖల అధికారులు,మాజీ ప్రజాప్రతినిధులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.





## రాబోయే ఎన్నికల్లో బిజెపి నేతలు కలిసికట్టుగా పని చేయాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడు రామచందర్ రావుని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు కోలను శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి, శాలువతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా రాంచందర్ రావ్ మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే ధ్యేయంగా పని చేయాలని పిలుపునిస్తూ అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమములో మాజీ కార్పొరేటర్లు ఎద్ద మల్లేష్ ముదిరాజ్, జిల్లెల ప్రభాకర్ రెడ్డి, నరేంద్రాచారి, జనార్దన్, నరేష్, రామిడి మహేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, నవీన్ కుమారు పాల్గొన్నారు.

## కాటేపల్లి గ్రామంలో నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన నాయకులు

**పెద్ద కొడప్గల్ క్రైమ్ మిర్రర్ :** పేదలకు అండ కాంగ్రెస్ జెండా అని కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్గల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి అన్నారు.బుధవారం కాటేపల్లి గ్రామంలో నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గత 10 సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డ్ కూడా పేదలకు అందించలేదని,ఆ ప్రభుత్వ హాయంలో కొందరి రేషన్ కార్డ్ లను,మరి కొందరి రేషన్ కార్డ్ లోని కుటుంబ సభ్యుల పేర్లను తొలగించారని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన రేషన్ కార్డులతో పాటు,పాత రేషన్ కార్డ్ లో అదనంగా కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం జరిగిందని తెలిపారు.రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అర్హులందరికీ రేషన్ కార్డ్ లు ఇవ్వడం జరుగుతుందని,పార్టీల కతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఇల్లు లేని ప్రతిపేదవాడికి ఇల్లు మంజూరి చేయిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బూపల్లి ప్రదీప్, రేషన్ డీలర్ అశోక్ పటేల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు మొహిద్దిన్ పటేల్,నాయకులు డాక్టర్ సంజీవ్, మల్లప్ప పటేల్, మొగులా గౌడ్,గంగా గౌడ్,ఇస్మాయిల్ పటేల్, హన్మండ్లు, సాయిలు, పెంటన్న, యూసుఫ్ పటేల్,హాజీ పటేల్, చాంద్ పాషా, శంకర్, రవి,అశోక్, మొగులయ్య, రాంచందర్, బాల్ రాజ్, గంగారాం, లాలు తదితరులు పాల్గొన్నారు.





బడంగ్పేట్ కార్పొరేషన్ లో పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న లలిత కంటికి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద ఉన్న కార్మికురాలి ఇంటి వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న బడంగ్పేట్ కమిషనర్ సరస్వతి. పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన వైద్య సేవలు అందించడానికి అవసరమైన వసతుల కల్పనకు కార్పొరేషన్ కట్టుబడి ఉంటుందని కమిషనర్ తెలిపారు(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)

## రాంపూర్(కలన్)గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ



**పిట్లం క్రైమ్ మిర్రర్ :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం రాంపూర్(కలాన్) గ్రామంలో బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ కార్యదర్శి భాస్కర్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందడి బలరాం రెడ్డి చేతుల మీదుగా నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందడి బలరాం రెడ్డి మాట్లాడుతూ....తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు ఆదేశాల మేరకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేంగారం లక్ష్మయ్య,కటేపల్లి రాజు,లింగారెడ్డి, జలంధర్ గౌడ్,జంబూ రెడ్డి,పెద్ద బోయిన లక్ష్మయ్య,గ్రామ పంచాయతీ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణలో పరిశుభ్రత కీలకం

**కమిషనర్ దశరథ్**

**క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి:** సీజనల్ వ్యాధుల నివారణలో వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్ దశరథ్ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా విభాగం సూపర్వైజర్ వీరేశం, మండల వైద్యాధికారి డాక్టర్ మధుకర్, మున్సిపల్ అధికారులు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# జీఎంపీఎస్ జిల్లా నూతన అధ్యక్షునిగా మద్దెపురం రాజు

- వృత్తిదారుల సంక్షేమం కొరకు-రాజకీయాలకతీతంగా మిలిటెన్సి పోరాటాలు చేస్తాము



**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా :** గొర్రెల,మేకల పెంపకందారుల సంఘం జీఎంపీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన అధ్యక్షునిగా గుండాల మండలం నూనెగూడెం గ్రామానికి చెందిన మద్దెపురం రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 22,23 తేదీల్లో రాయిగిరి లింగబసవ గార్డెన్లో జరిగిన జిల్లా 3వ మహాసభలకు హాజరైన ప్రతినిధులు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మద్దెపురం రాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ 2005 నుండి 2009 వరకు రామన్నపేట డివిజన్ ప్రధాన కార్యదర్శిగా,ఉమ్మడి నల్గొండ జిల్లా కమిటీ సభ్యునిగా,2016 నుండి 2018 వరకు జనగామ జిల్లా ఉపాధ్యక్షులుగా,2020 డిసెంబర్ నుండి 2025జూలై వరకు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా,తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా అనేక సమస్యల పరిష్కారం కొరకు కృషి చేసానని తెలిపారు. గుండాల,మోత్కూర్, రామన్నపేట,వలిగొండ, పోచంపల్లి,తుర్కపల్లి మండలాలతో పాటు వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ బంచరాయి పోరంబోకు భూములలో గొర్రెల దొడ్లు వేసుకున్న వృత్తిదారులకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని,మేతకోసం భూములు కేటాయించాలని,జీవాలకు మేత,నీరు ,వైద్యం,గొర్రెలకు భీమా,గొర్రెల కాపరులకు సబ్సిడీ రుణాలు,ఎక్స్ గ్రేషియా,కుక్కల దాడిలో చనిపోయిన గొర్రెలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని అనేక పోరాటాలు నిర్వహించానన్నారు.తన ఎన్నికకు సహరించిన జిల్లా,రాష్ట్ర కమిటీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వృత్తిదారుల హక్కులు,సంక్షేమం కొరకు ఫలితాలు వచ్చేదాకా మిలిటెన్సి పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.

# గోదావరిలో తెలంగాణ వాటను వదులుకునే ప్రసక్తే లేదు

- బనకచర్ల ప్రాజెక్టు అక్రమం....! - బి. ఆర్.ఎస్. వి. రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి
- చంద్రబాబుతో చీకటి ఒప్పందం చేసుకున్నా రేవంత్ రెడ్డిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు..
- చంద్రబాబు శిష్యుడు రేవంత్ రెడ్డి వల్ల తెలంగాణ రాష్ట్రానికి తీవ్రమైన ద్రోహం.
- బనకచర్ల ద్రోహాన్ని బద్దలు కొట్టి ఆంధ్రప్రదేశ్ జలదోపిడిని అడ్డుకొని తీరుతాం...

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నిర్మించనున్న బనకచర్ల ప్రాజెక్ట్ వలన తెలంగాణకు జరిగే అన్యాయాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా.. ఈరోజు ధర్మపురి నియోజవర్గం గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి గారు మాట్లాడుతూ.... పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల గోదావరి జలాలను రాయలసీమకు తరలించడం కోసం ఏపీ నిర్మించ తలపెట్టిన అక్రమ ప్రాజెక్టే పోలవరం-బనకచర్ల లింకు ప్రాజెక్టు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తుతూ ఈనాడు తెలంగాణ రాష్ట్రము యొక్క నీళ్లను ఆంధ్ర కు దోచిపెట్టడానికి సిద్ధంగా ఉన్న రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందాలకు చరమగీతం పాడాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేయడం దుర్మార్గం. ఇంత వరకు స్కాలర్షిప్లు ఇవ్వలేదు. విద్యార్థులకు ఇస్తామన్న ఐదు లక్షల విద్య భరోసా కార్డు ఇవ్వలేదు. విద్యార్థినిలకు స్కూటీలు ఇవ్వలేదు. మరియు అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని తీవ్రమైన మోసం చేసినటువంటి మోసకారి రేవంత్ రెడ్డి. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ విద్యార్థులు పది పాస్ అయితే 10 వేలు, ఇంటర్మీడియట్ పాస్ అయితే 15 వేలు, డిగ్రీ పాస్ అయితే 25 వేలు , పీజీ పాస్ అయితే లక్ష, ఏం ఫీల్, పిహెచ్డి పూర్తిచేస్తే 5 లక్షల రూపాయలు ఇస్తాను ఘోరంగా మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్. 6 గారంటీలకు, 420 హామీలకు తూట్లు పొడిచి ఈనాడు రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు మరియు బిజెపి ప్రభుత్వంతో అంటకాగుతూ పదవిని కాపాడుకుంటున్నటువంటి మోసకారి రేవంత్ రెడ్డి. తక్షణమే గోదావరి బనకచర్ల లింకు ప్రాజెక్టును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ..లేని పక్షంలో భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ లక్షల మంది విద్యార్థులతో రేవంత్ ప్రభుత్వాన్ని ముట్టడిస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో (బిఆర్ఎస్వి) నాయకులు నేరెళ్ల మహేష్ అవుల సాయి,రాకేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు




## జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు భద్రత కిట్లను పంపిణీ చేసిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్


**కూకట్ పల్లి, జూలై 23 (క్రైమ్ మిర్రర్) :** ప్రతిరోజు ఎండనక వాననక పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల కొరకు ప్రభుత్వం అందించిన శానిటేషన్ సేఫ్టీ కిట్లను అందిస్తుందని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. బుధవారం పారిశుద్ధ్య కార్మికులకు భద్రత కిట్లను జిహెచ్ఎంసి కార్మికులకు ఆయన చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు కావాల్సిన సేఫ్టీ కిట్స్ ను పంపిణీ చేసినట్లు తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలు ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించే విధంగా విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను అభినందించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు కార్మికులు వారి ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ తీసుకుని ప్రభుత్వం అందించిన సేఫ్టీ కిట్లను ప్రతి పారిశుద్ధ్య కార్మికుడు ధరించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా చెత్త, వ్యర్థాలు రోడ్లపై వేయకుండా పారిశుద్ధ్య నిర్వహణకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, శివరాజ్ గౌడ్, ఎస్.ఎఫ్.ఏ వెంకట్ రెడ్డి, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటా

- బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కుత్బుల్లాపూర్, జులై 23 (క్రైమ్ మిర్రర్) :** కార్మికుల పక్షాన పోరాడుతూ కార్మికులకు ఏ సమస్య వచ్చినా ముందుంటానని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "ప్రేరనీ ఇండస్ట్రీస్" లో రంజన్ కుమార్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి కంపెనీ లో పనిచేసేవారు. రోజులాగే కంపెనీ లో పనిచేస్తుండగా రంజన్ కుమార్ కు ఎడమ చేతి బొటనవేలు కట్ అయింది. వెంటనే అక్కడున్న తోటి కార్మికులు అలాగే కంపెనీ యొక్క యజమాన్యం హాస్పిటల్ కి తీసుకెళ్లి ట్రీట్మెంట్ చేయించి, రంజన్ కుమార్ అనే కార్మికుడిని ఇంటికి పంపించారు. ఆ తర్వాత పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని తగిన న్యాయం చేయాలని ఎన్నిసార్లు అడిగినా రంజన్ కుమార్ పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం ఇబ్బంది పెడుతూ పంపించేవారు. అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు రంజన్ కుమార్ కు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని



తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన " ప్రేరణి ఇండస్ట్రీస్" కంపెనీ వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి రంజన్ కుమార్ కు నష్టపరిహారం (ఒక లక్ష నలభై వేల) రూపాయలు ఇప్పించాడు. కార్మికుడు రంజన్ కుమార్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# కలుషిత త్రాగునీటితో ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారు

- త్రాగునీటి పైపుల లీకేజీలను వెంటనే గుర్తించి సమస్యను పరిష్కరించండి
- హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

**కూకట్ పల్లి, జులై 23 (క్రైమ్ మిర్రర్) :** భారీగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులు, అక్కడక్కడ తాగునీటి పైపులు లీక్ అవడంతో కలుషిత త్రాగునీరు తాగి ప్రజలు అనారోగ్య భారీన పడుతున్నారని హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి సిబ్బంది వాటిని వెంటనే గుర్తించి సమస్యను పరిష్కరించాలని హైదర్నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. బుధవారం శేర్లింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్ గడ్డ వద్ద మంజీర వాటర్ నీరు డ్రైనేజ్ తో కలసి అపరిశుభ్రంగా నీరు సరఫరా అవుతుండటం వల్ల త్రాగు నీరు సమస్య వస్తున్నందున, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి సిబ్బందితో కలసి పరిశీలించి, లీకేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని కార్పొరేటర్ శ్రీనివాసరావు సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని, సంతులిత, సమగ్ర అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధి లో




భాగస్వాములు కావాలని, కాలనీ వాసులందరి సమిష్టి కృషి తో ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని, అదేవిధంగా డివిజన్ లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి మేనేజర్ ప్రియాంక, డ్రైనేజ్ సూపర్వైజర్ నరేంద్ర, డివిజన్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# దిల్ కుష్ నగర్ లో ప్రభుత్వ పాఠశాల ప్రారంభం

- విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి
- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, జులై 23 (క్రైమ్ మిర్రర్) :** దిల్ కుష్ నగర్ లో ప్రజల ఆకాంక్ష మేరకు ప్రభుత్వ పాఠశాల నిర్మాణం చేపట్టి ప్రారంభించామని, విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోగల దిల్ కుష్ నగర్ లో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తో కలిసి ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాలనీ వారి కోరిక మేరకు ఇక్కడున్న పిల్లలకి ఇబ్బంది కలగకుండా ఈ ప్రాంతంలో స్కూలు ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులు కష్టపడి చదువుకుని తల్లిదండ్రులు ఆశయాలు నెరవేర్చాలని సూచించారు. తల్లితండ్రులు కూడా విద్యార్థులకు వారికున్న ఆసక్తిని గమనించి ఆయా పాఠ్యాంశాలలో నైపుణ్యం పెంచే విధంగా ప్రోత్సహించాలని చదువు, క్రీడలు, సాంస్కృతిక అన్ని రంగాల్లో కూడా విద్యార్థులు



ముందుండేలా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ హరీష్ చంద్ర, ప్రధానోపాధ్యాయులు ఎస్ అరుణ జ్యోతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదల నూతన ఎస్ఐ లక్ష్మీకాంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

**క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి :** గుమ్మడిదల పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా పెరుమళ్ళ లక్ష్మీకాంత్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎస్హెచ్ఓగా విధులు నిర్వహించిన భరత్ భూషణ్ చార్మినార్ జోన్‌కి బదిలీ కాగా, ఆయన స్థానంలో



లక్ష్మీకాంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, స్థానికంగా శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజలకు వేగవంతమైన సేవలందించడానికి కృషి చేస్తానని, నేరాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# ఆషాఢ మాస బోనాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు

- టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్ పల్లి, జులై 23 (క్రైమ్ మిర్రర్) :** హైదరాబాద్ లో జరిగే ఆషాడమాస బోనాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే బోనాల పండగను రేవంత్ రెడ్డి సర్కార్ గతంలో కంటే అద్భుతంగా నిర్వహించిందని చెప్పారు. అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానందనగర్ లో పోతుగంటి సుధాకర్ అమ్మవారి సేన దీపక్ కుమార్, రాజేష్, సాయి తేజ, మల్లికార్జున రెడ్డి, సూర్య, శ్రీధర్, వెంకట సాయి, పుష్కల్, శరత్, యశ్వంత్ రెడ్డి టీం నిర్వహించిన తొట్టేల మహోత్సవంలో పార్టీ సీనియర్ నాయకుడు మస్తాన్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. శ్రీ నల్లపోచమ్మ తల్లికి పూజలు చేసి తొట్టేల ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శివ చౌదరి, రమణ, జమీల్ భాయ్, సాజిద్, కాంగ్రెస్ డివిజన్ సీనియర్ నాయకుడు రవీందర్ ముదిరాజ్, ఆది నారాయణ, సతీష్ రెడ్డి, బొంత రవి, సత్య నారాయణ, పవన్ కుమార్, రమేష్ ఆచారీ, అనిల్ తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.





## భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చేందుకు చర్యలు చేపట్టండి

- అన్ని అనుమతులు ఉన్న ప్రభుత్వం నిర్మాణాలకు అనుమతించకపోవడం ప్రజలను ఇబ్బంది పెట్టడమే
- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, జులై 23 (క్రైమ్ మిర్రర్) :** భవన నిర్మాణాలకు సంబంధించి అన్ని అనుమతులు ఉన్న ప్రభుత్వం నిర్మాణాలకు అనుమతించకపోవడంలో ఆంతర్యం ఏమిటని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కేపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసి కెపిహెచ్బి డివిజన్ వసంత్ నగర్, ఎన్ఆర్ఐ కాలనీ, భగత్ సింగ్ నగర్, ఫేస్ 1,2 సర్దార్ పటేల్ నగర్, సిబిసిఐడి కాలనీ, మొదలగు ప్రాంతాల్లో భవన నిర్మాణాలు అనుమతులు కొరకు చర్యలు సుకోవాలని, వీరు ఎల్ఆర్ఎస్, ఇతర అన్ని అనుమతులు ఉన్నా ప్రభుత్వం నిర్మాణాల కు అనుమతి ఇవ్వకపోవడం ప్రజల్ని ఇబ్బంది పెట్టడమే అని అన్నారు. దీనిపై ఇదివరకు కలెక్టర్ నీ కలిసి వినతి పత్రం అందించామని త్వరలోనే ఈ సమస్యను పరిష్కరించి అనుమతులకు మార్గం సుగమం అయ్యేటట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే లో ఘనంగా బోనాలోత్సవ సంబరాలు

**చౌటుప్పల్, జులై 23, (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాల, కళాశాలలో బుధవారం బోనాల పండుగను ప్రిన్సిపల్ సుధాకర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు బోనాలోత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా బోనాలను అలంకరించారు. పాఠశాల ఆవరణలో జానపద గేయాలకు విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం నృత్యాలు చేసి బోనాల పండుగ సందడి చేశారు. విద్యార్థులు పోతురాజుల విన్యాసాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మహిళా ఉపాధ్యాయులు తలపై బోనం పెట్టుకుని డప్పు చప్పుళ్లు, పోతురాజుల విన్యాసాలతో ఊరేగింపుగా వెళ్లి బోనాలను గ్రామదేవతకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుధాకర్, ఏటీపీ షబానా, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మానవసేవే మాధవ సేవ... దివ్యాంగురాలికి వీల్ చేరును అందించడం అభినందనీయం

- దివ్యాంగురాలికి వీల్ చైర్ ను అందించి మరోసారి మానవత్వం చాటుకున్న మస్తాన్ రెడ్డి
- టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్ పల్లి, జులై 23 (క్రైమ్ మిర్రర్) :** కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం మాధవ సేవ చేసినట్టేనని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, వివేకానంద నగర్ మస్తాన్ రెడ్డి మరోసారి మానవత్వం చాటుకున్నారు. కాలనీకి చెందిన దివ్యాంగురాలికి అండగా నిలిచారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ చేతుల మీదుగా రోడ్డు నెంబర్ 10లో నివాసం ఉండే పి సన్యాసి రావు కూతురు కృష్ణవేణికి వీల్ చైర్ అందించారు. తన అభిమాన నాయకుడు బండి రమేష్ జన్మదినం సందర్భంగా ఆయన చేతుల మీదుగానే వీల్ చైర్ అందించినందుకు సంతోషంగా ఉందని మస్తాన్ రెడ్డి చెప్పారు. దివ్యాంగురాలికి వీల్ చైర్ సాయం చేసిన మస్తాన్ రెడ్డిని ఈ సందర్భంగా బండి రమేష్ అభినందించారు. సేవా కార్యక్రమాలతోనే ప్రజల్లో గుర్తింపు వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శివ చౌదరి, రమణ, జమీల్ భాయ్, సాజిద్, కాంగ్రెస్ డివిజన్ సీనియర్ నాయకుడు రవీందర్ ముదిరాజ్, ఆది నారాయణ, సతీష్ రెడ్డి, బొంత రవి, సత్య నారాయణ, పవన్ కుమార్, రమేష్ ఆచారీ, అనిల్ తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు, కాలనీ వాసులు ఈ వేడుకలో పాల్గొన్నారు.




# నేటి సమాజంలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం



- తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు

**కూకట్ పల్లి, జులై 23 (క్రైమ్ మిర్రర్) :** నేటి సమాజంలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు అన్నారు. ఆనాడు తాను విద్యాభ్యాసం చేస్తున్న రెసిడెన్షియల్ పాఠశాలల్లో కిటికీలు, డోర్లు కూడా సరిగ్గా ఉండేవికాదన్నారు. భారత దేశ ప్రధానిగా ఉన్న పి.వి.నరసింహ రావు విద్య పట్ల ఎంతో ఆసక్తి కనబరిచారని అన్నారు. బుధవారం ఫతేనగర్ డివిజన్ లోని శాస్త్రీ నగర్ మురికివాడలో ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అహ్మదాబాద్ చారిటబుల్ ట్రస్ట్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన ఉద్భవ్ ప్రైవేటు పాఠశాల ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు జీదేందర్ తో కలిసి ముఖ్య అతిథులుగా విచ్చేసి ఉద్భవ్ పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉద్భవ్ పాఠశాల ఏర్పాటుకు పూర్వ విద్యార్థులు అలుమ్నిగా ఏర్పాటై చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని అన్నారు. తాను విద్యార్థులతో మాట్లాడినప్పుడు విద్యార్థులు ఇంగ్లీషులో చాలా బాగా మాట్లాడుతున్నారని అన్నారు. సమాజంలోని అట్టడుగు పెదవర్గాల అభ్యున్నతికోసం సేవా కార్యక్రమాలు చేస్తున్న పరిశ్రమికవేత్తలు పే బ్యాక్ టు ద సొసైటీని



తప్పక చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జితేందర్ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఉన్న పిల్లలకు వాళ్ల సామర్థ్యాన్ని తెలియజేసే క్రమంలో నువ్వు తప్పకుండా సాధిస్తావు, నువ్వు సాధించగలవు, కమాన్ అంటూ పిల్లలను ఉత్సాహపరుస్తూ ముందుకు సాగితే ఐ.ఐ.ఎమ్.ఎ చారిటబుల్ ట్రస్టు లక్ష్యంగా పెట్టుకున్న మిషన్ 2025 తప్పకుండా సాధ్యపడుతుందన్నారు. సమాజం బాగుపడాలంటే మనుషులు బాగా చదువుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువత విద్య వైపు మాత్రమే దృష్టి సారించాలని అన్నారు. సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని అన్నారు. పేదల కోసం మరిన్ని పాఠశాలలు ప్రారంభించాల్సి అవసరం ఉందన్నారు. కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వస్తున్నారన్న సమాచారంతో ఫతేనగర్ ప్రాంతంలో బాలానగర్ డిసిపి నేతృత్వంలో భారీ భద్రత, బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఐ.ఎమ్.ఎ చారిటబుల్ ట్రస్టు సభ్యులు మురళీధర్, శివ రంగ్టా, పాఠశాల కరెస్పాండెంట్ హరీష్ కుమార్, బాలానగర్ డిసిసి సురేష్, బాలానగర్ ఎసిపి నరేష్ రెడ్డి, సనత్ నగర్ సిఐ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## అభిషేక్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

**తుర్కయంజాల్, జులై 23:** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు, కాంగ్రెస్ యువ నాయకుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి జన్మదినం సందర్భంగా యూత్ కాంగ్రెస్ నేతలు ప్రత్యేక పూజలు చేశారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మాచర్ల అమరేందర్ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి ఆలయంలో హెూమం, యజ్ఞం నిర్వహించారు. అభిషేక్ రెడ్డి నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఆయన ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం మున్సిపల్ పగడాల నగేష్, ఎన్ఎస్ యూఐ ప్రధాన కార్యదర్శి కంబాలపల్లి ప్రభాస్, తాళ్లగూడ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యాల హరికృష్ణ, నాయకులు భాస్కర్, లిఖిత్ (బన్నీ), లక్కీ, హర్షవర్ధన్, ఆనంద్, శివ రజక్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం ఎరువులను అమ్మాలి: డిప్యూటీ కలెక్టర్ జే శ్రీనివాస్

- నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసు నమోదు
- మునుగోడులో ఆకస్మిక తనిఖీ

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** రైతులు ఎరువుల దుకాణాలలో బిల్లులు కచ్చితంగా తీసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్ సూచించారు..మునుగోడు మండల కేంద్రములో ఎరువుల దుకాణాలను చండూరు ఆర్డీఓ శ్రీదేవి, ఏడీఏ వేణుగోపాల్ ,మండల వ్యవసాయ అధికారీ పద్మజ లతో కలిసి అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.. ఓ ఎరువుల దుకాణంలో బిల్లులు , స్టాక్ రిజిస్ట్రర్లు తనికి చేశారు.179 బస్తాల యూరియా బిల్లులు, ఈపాస్ బిల్లు కానివ్వకుండా అమ్మినట్లు గుర్తించి కేసు నమోదు చేశారు.నిబంధనలకు విరుద్ధంగా అమ్మితే ఎరువుల చట్టం 1985 ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.. ఎంఆర్పి ధరలకు మాత్రమే యూరియాను అమ్మాలని,ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.డిప్యూటీ తాసిల్దార్ నరేష్,.రెవెన్యూ, వ్యవసాయ అధికారులు, మండల అదికారులు సిబ్బంది పాల్గొన్నారు.





# యూత్ ఐకాన్" ఏఅశోక్ సాదుల..!

- శివ్వంపేట మండలంలో "కీ- రోల్" - స్వశక్తితో రాజకీయంలో మంచి గుర్తింపు
- సేవా కార్యక్రమాలతో ముందడుగు
- పట్టు వదలని విక్రమార్కుడై స్వగ్రామానికి రోడ్డు తెచ్చిన లీడర్
- గతంలో 2019 ఎంపీటీసీ ఎన్నికల్లో అతి చిన్న వయసులో పోటీ
- జాతీయ పార్టీ నుంచి బీఫామ్ తెచ్చుకొని ఎన్నికల బరిలో
- మండలంలోని కెమికల్ పరిశ్రమలపై పోరాటంలో తనదైన ముద్ర
- అన్యాయాన్ని ఎదిరించి, అభివృద్ధి కోసం కొట్లాడే వ్యక్తి

**హాత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై:** శివ్వంపేట మండలంలోని ఉసిరికపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు అశోక్ సాదుల భారతీయ జనతాపార్టీలో గత రెండు పర్యాయాలు శివ్వంపేట మండల ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. ఇప్పుడు బీజేపీ వెల్దుర్తి మండల ఇన్చార్జిగా కొనసాగుతున్నారు. భారతీయ జనతా పార్టీలో గత ఎనిమిది సంవత్సరాల నుంచి పార్టీని బలోపేతం చేయడంలో యువ నాయకుడు అశోక్ సాదుల గారు శివ్వంపేట మండలంలో "కీ- రోల్" పోషించారు. ఓవైపు యువ రాజకీయ నేతగా ఎదుగుతూనే సామాజిక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటూ, ప్రజా సేవే పరమావధిగా ముందుకెళ్తున్నాడు. యువకుల్లో ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఉన్న అశోక్ సాదుల అనునిత్యం సేవా కార్యక్రమాలు చేపడుతుంటాడు. శివ్వంపేట మండలంలోని పోతులబోగూడ, పాంబండ, శంకర్ తాండ, భీమ్లాతాండ, ఉసిరికపల్లి, చెంది, భోజ్యతాండ, రెడ్యాతాండ, గోమారం, లచ్చిరెడ్డిగూడెం, నవాబ్ పేట్ గ్రామాలకు రోడ్డు సౌకర్యం బాగలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఆ సమస్యను గల్లి నాయకుల నుంచి ఢిల్లీ నాయకుల వరకు తీసుకెళ్లి కొట్లాడి, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ల చొరవతో రోడ్డును వేయించిన ఘనత అశోక్ సాదులది. గతంలో భారతీయ జనతాపార్టీ శివ్వంపేట మండల ప్రధాన కార్యదర్శిగా రెండుసార్లు, ఇప్పుడు బీజేపీ వెల్దుర్తి మండల ఇన్చార్జిగా పనిచేసిన అనుభవం, అందర్నీ కలుపుకుపోయే స్వభావం, మంచి వాక్చతుర్యం యువతను ఆకర్షించే విధంగా మాట్లాడడం, ఉన్నత చదువులు, సామాజిక వర్గం అన్ని అతని వైపే మొగ్గు చూపడంతో పార్టీ సీనియర్ నాయకులు సైతం అశోక్ సాదుల కి భారతీయ జనతాపార్టీ తరపున శివ్వంపేట మండల జడ్పీటీసీ అభ్యర్థిగా బరిలో దింపనున్నట్లుగా ఆ పార్టీ నాయకులు ఇచ్చిన సమాచారం. ఈ విషయమై విలేకరులు అతనితో మాట్లాడగా.. పార్టీ నిర్ణయం మేరకు అవకాశం కల్పిస్తే తప్పకుండా గెలిచి పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానని, స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ సాధించి తీరుతానని అశోక్ సాదుల ధీమా వ్యక్తం చేశారు.





## డబల్ బెడ్ రూములు ఇప్పిస్తానని 83 మంది దగ్గర డబ్బులు వసూలు చేసిన హరిబాబు





- డబుల్ బెడ్ రూమ్ హౌసింగ్ స్కాంలో నిందితుడు అరెస్ట్

**కుత్బుల్లాపూర్, జూలై 23 (క్రైమ్ మిర్రర్) :** డబుల్ బెడ్ రూంలో ఇల్లు ఇప్పిస్తానని అమాయకుల నుండి డబ్బులను దండుకుంటున్న ముఠాలో ఓ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన సంఘటన బుధవారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. గతంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కేపీ వివేకానంద దగ్గర క్యాంప్ ఆఫీసులో అసిస్టెంట్ గా పనిచేస్తున్న హరిబాబు ప్రభుత్వ గృహ నిర్మాణ పథకం కింద మంజూరైన డబుల్ బెడ్రూంలో ఇండ్లను ఇప్పిస్తానని దాదాపు 83 మంది వ్యక్తుల వద్ద ఒక్కొక్కరి దగ్గర లక్ష రూపాయలు చొప్పున వసూలు చేసి తమకు ఎలాంటి లబ్ధి చేకూర్చకపోను తమ డబ్బులను తిరిగి చెల్లించకుండా బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదు దారుడు తైలం రమేష్ ఆరోపించినట్లు పోలీసులు తెలిపారు. ఎనిమిది మంది బాధితుల ఫిర్యాదుల మేరకు నిందితుడు హరిబాబును అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న జీడిమెట్ల పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేసిన అంతటి పారిజాత నరసింహ

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన మేడి మల్లమ్మవ్సంతాప సభలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అంతటి పారిజాత నరసింహ గౌడ్. అనంతరం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం ఆ కుటుంబానికి ఐదువేల రూపాయలు హార్దిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దే శగోని మల్లమ్మ,పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, మాజీ ఉపసర్పంచి ఏనుగు సుధాకర్ రెడ్డి,కాటం సత్తయ్య, కాజా పాషా,మల్లేశా,గోలి శంకరయ్య,ఉంగరాల పటేల్, చింతకింది వెంకటేష్,విరమల మల్లేష్,మేడి కృష్ణ,మేడి రాజు,గోలి నరేష్,గోలి అరవింద్,అరూరి శివ మేడి సాయి,ఐతపాక రమేష్ బై కాని స్వామి యాదవ్,తదితరులు పాల్గొనడం జరిగింది

## విజయవంతమైన జాబ్ మేళా

**క్రమశిక్షణ,నైపుణ్యత ఉంటే ఉద్యోగం పొందటం సులువు. వేల్పుల విజేత**

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :** ఖమ్మం నగరంలోని దరిపల్లి అనంతరములు ఇంజనీరింగ్ కళాశాల వేదికగా సమర్ధనం ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన మెగా జాబ్ మేళా విజయవంతమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణం అధికారి వేల్పుల విజేత పాల్గొని ప్రసంగించారు. ముందుగా జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విజేత మాట్లాడుతూ. క్రమశిక్షణ నైపుణ్యత కలిగి ఉంటే ఉద్యోగంలో రాణించవచ్చని ఈ జాబ్ మేళాలో ఎక్కువగా మహిళలు హాజరు కావడం సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ రోజుల్లో ఉపాధిని పొందేందుకు చాలా శిక్షణ మార్గాలు ఉన్నాయని తద్వారా నైపుణ్యత పెంచుకొని ఉపాధి పొందేందుకు కృషి చేయాలని అన్నారు. క్రమశిక్షణ పట్టుదల ఉంటే ప్రైవేట్ రంగంలో సైతం ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు తమ ప్రతిభతో ఉద్యోగం పొందాలని ఆకాంక్షించారు. జాబ్ మేళా నిర్వాహకులను అభినందించారు. 30 కంపెనీ లు పాల్గొన్న ఈ జాబ్ మేళా నందు 250 పైగా అభ్యర్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సమర్థనం రిపోర్టింగ్ ఆఫీసర్ సెంథిల్, తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ నలుపు శ్రావణ్ కుమార్, దరిపల్లి అనంతరములు ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ దరిపల్లి కిరణ్, కోడిరెక్క ఉమా శంకర్ మరియు వివిధ కంపెనీల హెచ్.ఆర్ లు పాల్గొన్నారు.




# ఘనంగా ఎంపీ చామల జన్మదిన వేడుకలు





**చిట్యాల క్రైమ్ మిర్రర్:** భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చిట్యాల పట్టణంలో, వెలిమినేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గం సమస్యల కోసం పార్లమెంట్లో పోరాడుతూ అహర్నిశలు నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ పేద ప్రజల అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి చామలా అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, మాజీ ఎంపీ చైర్మన్ కాటం వెంకన్న మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, జడల చిన్న మల్లయ్య,బొంతల అంజిరెడ్డి,బెల్లి సత్తయ్య,కోనేటి కృష్ణ,ఎస్.కె ఇబ్రహీం,అంతటి నరసింహ,బొబ్బలి రాంరెడ్డి,ఏర్పుల పరమేష్,ఏళ్ల చంద్రశేఖర్,అదెల లింగారెడ్డి, దేశ బోయిన మల్లమ్మ, సైదులు,పాల శివ, సుర్కంటి సత్తిరెడ్డి, కొంపెల్లి వెంకటరెడ్డి చీమల వీరేశం,గోలి గణేష్,మారగోనీ యాదయ్యా,కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దేవాలయ భూములకు రక్షణ కల్పించాలి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తిరుమలనాథ స్వామి దేవస్థానం భూముల నుండి కొమ్మాయిగూడెం యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఏర్పాటు చేస్తున్న కెమికల్ కంపెనీ, వెంచర్ నిర్మాణానికి కావలసిన రోడ్డును జాతీయ రహదారికి అనుకొని ఉన్న దేవాలయ భూముల నుండి 100 ఫీట్ల రోడ్డుతో పనులను ఈరోజు జెసిపితో చదును చేస్తుంటే గ్రామస్తులు అడ్డుకోవడం జరిగింది అనేకమార్లు కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన దేవాలయ,రెవెన్యూ అధికారులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని ఇప్పటికైనా చర్యలు తీసుకొని గుట్ట చుట్టూ దేవాలయ భూములకు ఫినిషింగ్ చేసి హెచ్చరిక బోర్డులను నాటించాలని విన్నవించడం జరిగింది,ఈ కార్యక్రమంలో పొట్లపల్లి చిన్న లింగయ్య,పొట్లపల్లి చిన్నస్వామి,ల్ గౌడ్,పొట్లపల్లి



వేణు,ఏర్పుల దామోదర్,ఏర్పుల రాకేష్,మాచర్ల యాదగిరి,పొట్లపల్లి స్వామి, నందిపాటి శ్రీకాంత్,ఏర్పుల అశోక్, గుండబోయిన నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో వేగం పెంచాలి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నాడు ఎంపీడీవో ఎస్వీ జయలక్ష్మి ఆధ్వర్యంలో అధికారులతో మండల ప్రత్యేక అధికారి శ్రవణ్ కుమార్ సమావేశం పలు అంశాలపై సమావేశం నిర్వహించడం జరిగింది ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం,రాబోయే స్థానిక ఎన్నికల నిర్వహణ,ఈజీఎస్ పనులు, శానిటేషన్ పనులు ఇతర అంశాలపై అధికారులతో రివ్యూ చేయడం జరిగింది అనంతరం మాట్లాడుతూమండలంలో మంజూరైన ఇందిర ఇండ్లను ఆలస్యం చేయకుండా వెంటనే గ్రౌండింగ్ చేయవలసిందిగా పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు ఈ సమావేశంలో జి మనోహర్,ఏపీఓ శ్రీలత, పంచాయతీ కార్యదర్శులు ఇజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మునుగోడులో విద్యా సంస్థల బంద్ ప్రశాంతం

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడులో వామపక్ష విద్యార్థి సంఘాలు తలపెట్టిన బంద్ ప్రశాంతంగా జరిగింది.ప్రయివేట్ విద్యా సంస్థలు ముందస్తుగా సెలవు ప్రకటించగా,ప్రభుత్వ పాఠశాలను విద్యార్థి సంఘాల నాయకులు బంద్ చేయించారు..పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. నాయకులు గోపగాని ఉదయ్, బొడ్డుపల్లి నరేష్, నాగరాజు, సాయికృష్ణ, అనీల్, శివ, మనోజ్,ధనుంజయ్ పాల్గొన్నారు.



## ఎరువులను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

**జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్**

**చిట్యాల జులై 23 :** రైతులకు సరిపడినంత యూరియాను సరఫరా చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి పి శ్రవణ్ కుమార్ అన్నారు. చిట్యాల మండలంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రం, పిఎసిఎస్ షాపులలో యూరియా నిల్వలను తనిఖీ చేసి గోడౌన్లలో ఉన్న ఎరువుల నిల్వలను, ఈపాస్ మెషిన్ లో అమ్మకాల వివరాలను, రికార్డులను బిల్ బుక్ లను పరిశీలించి మాట్లాడారు. ఇప్పటికే చిట్యాల మండలంలో 897 మెట్రిక్ టన్నుల యూరియాని పిఎసిఎస్, ఆగ్రో రైతు సేవ కేంద్రం, ప్రైవేట్ డీలర్ల ద్వారా రైతులకు సరఫరా చేయడం జరిగిందని ఇంకా రైతుల అవసరాలకు సరిపడినంత యూరియా సరఫరా చేస్తామని ఎవరైనా డీలర్లు ఎరువులను ఎం.ఆర్.పి ధరల కంటే ఎక్కువ ధరకు అమ్మినచో కఠిన చర్యలు తీసుకుంటామని ఎరువుల సరఫరా లో రైతులకు ఇబ్బంది కలిగినచో టోల్ ఫ్రీ నెంబర్ 18004251442 కి కాల్ చేసి సమస్యను తెలపవచ్చని అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంట మండల వ్యవసాయ అధికారి పగిడి మరి గిరి బాబు, పిఎసిఎస్ అధికారులు తదితరులున్నారు.



# ఉపరాష్ట్రపతి రాజీనామా పై బిజెపి వివరణ ఇవ్వాలి

- బీహార్ ఓటర్ల సమగ్ర సవరణ వెనుక బిజెపి ఎన్నికల ఉద్దేశం దాగి ఉంది.
- పౌరసత్వాన్ని నిర్ణయించే విషయంలో ఎన్నికల సంఘం ప్రవేశిస్తుంది.
- గురుకులాలలో జిల్లాను యూనిట్ గా తీసుకోవాలి.
- బీసీ రిజర్వేషన్ పై కేంద్రం నిర్ణయం తీసుకోవాలి.
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ.



**బీబీనగర్, జూలై 23(క్రైమ్ మిర్రర్):** ఉపరాష్ట్రపతి రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్కర్ రాజీనామా పై బిజెపి వివరణ ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపరాష్ట్రపతి రాజీనామా పార్లమెంట్లో తీవ్ర చర్చకు దారితీస్తుంది అన్నారు. భారీగా నోట్ల కట్టలతో పట్టుబడిన కేసులో విచారణ ఎదుర్కొంటున్న హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ పై వ్యవహరించిన తీరు, కాశ్మీర్ పహల్గం వైఫల్యం పై ప్రతిపక్ష నాయకునికి ఎక్కువ సమయం ఇచ్చిన నేపథ్యంలో రాజీనామా జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయన్నారు. దీనిపై బిజెపి సమగ్ర వివరణ ఇవ్వాల్సిందేనని పేర్కొన్నారు. బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో కేంద్ర బిజెపి ప్రభుత్వ ఎన్నికల ఉద్దేశం దాగి ఉందన్నారు. ఎన్నికల కమిషన్ ఒక అడుగు ముందుకు వేసి భారత పౌరసత్వాన్ని నిర్ణయించే విషయంలో ప్రవేశిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్ చొరబాటు దారుల పేరుతో మైనార్టీల ఓట్లు తగ్గించడానికి కుట్రలు పన్నుతున్నారన్నారు. రానున్న ఎన్నికలలో ఎలాగైనా గెలవాలని బిజెపి విఫల ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగస్టు 8న దేశవ్యాప్తంగా నిరసన తెలుపుతున్నామన్నారు ఎన్నికల కమిషన్ అ ప్రజాస్వామ్యిక విధానాలపై మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నిరసన తెలుపుతామన్నారు. రాష్ట్ర శాసనసభ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్రపతికి పంపించిందన్నారు. మూడు నెలలు దాటుతున్న నేటికీ ఆ విషయంపై ఆమోదం తెలపలేదని, కనీసం బిజెపి తమ అభిప్రాయ వివరణ ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా కేంద్రము పనిచేస్తుందన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్రానికి రావలసిన నిధులపై ఒత్తిడి తీసుకురావడంలో ఘోరంగా విఫలమైనారని తెలిపారు. వారి వల్ల రాష్ట్రానికి ఏ విధమైన ఉపయోగం లేదన్నారు. బీబీనగర్ ఎయిమ్స్ లో నేటికీ నిధుల కొరతతో వైద్యం సరిగా అందడం లేదన్నారు. రాష్ట్రంలోని కొన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్యం మాదిరిగానే దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎయిమ్స్ వైద్యశాలలో వైద్యం అందుతుందని ఎద్దేవా చేశారు. ఎయిమ్స్ లో అన్ని రకాల వైద్య సేవలు అందే విధంగా సిబ్బందిని మౌలిక సదుపాయాలు కొరకు నిధులు కేటాయించాలన్నారు. మూసి ప్రక్షాళన కోసం రూ4.5 వేల కోట్లు కావాలని కేంద్రానికి పంపిన ఫలితం లేదన్నారు. మూసి కాలుష్యంతో ఇక్కడి మహిళలకు గర్భస్రావాలు, ప్రజలకు చర్మ వ్యాధులు, ఇతర అనేక వ్యాధులకు ప్రజలు గురవుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. మూసి ప్రాజెక్టు కోసం నిధులు వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం కేంద్రానికి నేరుగా వినతి పత్రాలు అందజేస్తుందని దీనివల్ల ప్రయోజనం లేదన్నారు. ప్రజా అభిప్రాయాలను తీసుకొని అఖిలపక్షం ఆధ్వర్యంలో కేంద్రం పై పోరాటం చేయాలన్నారు. ప్రైవేటు విద్యాలయాలు, కార్పొరేట్ విద్యాలయాలలో ఇష్ట రాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ దోపిడీకి చేస్తున్న విషయంపై విద్యార్థి సంఘాలు చేస్తున్న పోరాటాలకు సిపిఎం మద్దతు ఉంటుందన్నారు. గురుకులాలను జిల్లా ప్రతిపాదికన మెరిట్ నిర్వహించాలని కోరారు. రాష్ట్రాన్ని కేంద్రంగా తీసుకోవడంతో విద్యార్థులు తమ స్థానికతను కోల్పోతున్నారని వివరించారు. దీంతో గురుకులాలలో చేరికలు తగ్గిపోతున్నాయన్నారు. నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగాల కోసం ఆందోళన చేస్తే అరెస్టులు చేసుకోవడం కాంగ్రెస్కు చెల్లిందన్నారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలు అవుతున్న నేటికీ జాబ్ క్యాలెండర్ను ప్రకటించలేదన్నారు. కొత్త నోటిఫికేషన్ వేయకపోవడంతో విద్యార్థులు చదువుకొని ప్రతిభ ఉన్న ఉద్యోగాలు రావడం లేదన్నారు. రాష్ట్రంలో వివిధ శాఖలలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ఆర్టీజెన్సీ కింద పనిచేస్తున్న విద్యుత్ కార్మికులకు పర్మినెంట్ చేయడం లేదన్నారు. ఎన్నికల ముందు తమ ప్రకటించిన సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు. వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి రూ. 12,000, మహిళలకు రూ. 2500,కల్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం, ఎస్సీ, ఎస్టీలకు దళిత బంధువు లాంటి వూసే ఎత్తడం లేదన్నారు. రాష్ట్రంలో 30 లక్షల మంది ఇల్లు లేక అద్దె ఇండ్లలో నివాసం ఉంటున్నారని తెలిపారు. ఇండ్ల నిర్మాణ నిధులు కేటాయింపు అర కొరగానే ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలాలు లేని వారికి 120 గజాలు స్థలం చొప్పున ఇవ్వాలన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయిన నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఆ ప్రజలే గుణపాఠం చెప్తారని తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టుపై అఖిలపక్ష పార్టీ నాయకులతో మాట్లాడి కేంద్రంతో మాట్లాడాలని కోరారు. బనకచర్లపై ఏపీతో ఇలాంటి చర్చలు జరగలేదని రాష్ట్ర ప్రభుత్వం చెప్తుంటే ఏపీ మంత్రి బనకచర్లపై మాట్లాడినామని, త్వరలోనే ప్రాజెక్టు పనులు పూర్తవుతాయని అక్కడి ప్రజలకు తెలియజేస్తున్నాడు అన్నారు. ఇందులో నిజానిజాలు తెలియవలసి ఉందన్నారు పక్క రాష్ట్రమైన తమిళనాడులో స్టాలిన్ తమ రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం అఖిలపక్షాలను కలుపుకొని ముందుకు పోతున్నారన్నారు. అదే తరహాలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ఉద్యమాలను అణచి వేయడానికి చూస్తే పత్తి ఘటన తప్పదని హెచ్చరించారు. కేంద్రం మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు 8 గంటల పనిని 10 గంటలకు మారుస్తూ సంతకాలు చేశారన్నారు. కనీస వేతనం అమలు జరగడం లేదన్నారు. బసవతారక నగర్ భూమిని లాక్కునేందుకు ప్రైవేటు గుండాల తోటి ప్రజలపై దాడి చేయిస్తున్నారని విమర్శించారు. ఆ పేద ప్రజలకు సిపిఎం మద్దతు ఇచ్చి అండగా ఉంటుందన్నారు. ఉపాధి హామీ కూలీలకు రోజుకురూ. 600,కనీసం 200 రోజుల పని దినాలు కల్పించాలన్నారు ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెల్లెల పెంటయ్య, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, బొల్లు యాదగిరి, గంగాదేవి సైదులు, గడ్డం వెంకటేష్, పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో రోడ్డుమీద వెళ్తున్న కారు ఎక్కి విరంగం సృష్టించిన ఓ యువకుడు

- గంటల వ్యవధిలో పట్టుకున్న పోలీసులు



**కూకట్ పల్లి, జులై 23 (క్రైమ్ మిర్రర్) :** ఓ వ్యక్తి మద్యం సేవించి రోడ్డుమీద వెళ్తున్న వాహనాలను ఆపి వారిని భయాందోళనలకు గురిచేసిన సంఘటన మంగళవారం రాత్రి కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కూకట్ పల్లి పోలీసులు వివరాల ప్రకారం మంగళవారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో పెద్ద గోగడ గ్రామం, చిదికదడ మండలం, విశాఖపట్నం కి చెందిన భూసల సింహాచలం నాయుడు, తండ్రి భోగేష్ మూసాపేట్ చౌరస్తా దగ్గర మద్యం సేవించి రోడ్డుమీదికి వచ్చి అమీర్పేట్ నుంచి కూకట్ పల్లి వైపు వెళుతున్న ఒక కారును ఆపి బీభత్సం సృష్టించి కారు పైకెక్కి అందులోని ప్రయాణికులను భయభ్రాంతులకు గురి చేసి చుట్టుపక్కల వాళ్ళతో సైతం గొడవకు దిగారు. అట్టి వీడియో సోషల్ మీడియా ద్వారా చూసి కూకట్ పల్లి పోలీసు వారు అక్కడ ఉన్న వ్యక్తుల ద్వారా కంప్లైంట్ తీసుకొని కేసు నమోదు చేసుకొని అట్టి నేరస్తుడిని గంటల వ్యవధిలో కూకట్ పల్లి పోలీసులు పట్టుకున్నారు. కేసు నమోదు చేసుకొని కూకట్ పల్లి పోలీసులు విచారణ చేపట్టారు.

## ఘనంగా మీనాక్షి నటరాజన్ ఎంపీ చామల జన్మదిన వేడుకలు

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిల జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి ఆద్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కట్ట మల్లారెడ్డి, గుగులోతు కృష్ణా నాయక్యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, కుంట్ల చంద్రారెడ్డి,మడ్డి లింగయ్య గౌడ్,మండల కాంగ్రెస్ నాయకులు ఇమ్మరెడ్డి రాజబహూదుర్ రెడ్డి, జటంగి గణేష్ యాదవ్,బంటు బద్రీ, మద్దెల సురేందర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొల్క సైదులు యాదవ్ వీరబొయిన వెంకన్న,గుగులోతు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

